నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 15, మార్చి 2024 పేజీలు: 04

## రాబోయే ఎన్నికల్లో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



వివరాలు 02లో..

# కళ్యాణం కమనీయం..

## ఘనంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు



### స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

- రాయల గండి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మహిళలు, ఆయా గ్రామాల ప్రజలు
- ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులకు కోలాటాల బృందంతో ఘన స్వాగతం..

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)
-చారకొండ వెంకటేష్ మార్చి 14:

**కళ్యాణం మహాకమనీయంగా** శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం కార్యక్రమం గురువారం కన్నుల పండుగగా జరిగిం ది. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండల కేంద్రంలోని రాయల గండి గ్రామపంచాయతీలో వెలిసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 13నుండి 16వరకు కన్నుల పండుగగా జరగనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఇమ్మడి నరహరి తెలిపారు. గురువారం స్వామివారి కళ్యాణోత్సవానికి ఎమ్మె ల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు, బతుకమ్మ కోలాటాల బృందం మహిళలు పెద్ద ఎత్తున పూలజల్లుతో ఎమ్మెల్యే కు స్వాగతం పలుకుతూ మిగతా 2లో..





# డీకేను కలిసిన మల్లారెడ్డి



- త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారా?
- మల్లారెడ్డా.. రేవంత్, మైనంపల్లిదా గెలుపు?
- మల్కాజ్‌గిరి పార్లమెంట్ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మల్లారెడ్డి కలయిక..

ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:

**మల్లారెడ్డి విద్యాసంస్థల అధినేత,** బిఆర్ఎస్ మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తన కుమారుడు భద్రారెడ్డితో కలిసి, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను కలిశారు. మరో రెండు రోజుల్లో ప్రియాంక గాంధీని కలవడానికి అపాయింట్మెంట్ తీసుకున్నట్లు కూడా తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు లు, మల్లారెడ్డి భూ కబ్జాదారుడని వేల ఎకరాలను కబ్జా మిగతా 2లో..

# కళ్యాణం కమనీయం..







(మొదటిపేజీ తరువాయి..)

ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే దంపతులు స్వామివారికి కళ్యాణోత్సవం కార్య క్రమంలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు ఉమ్మడి అమ్రాబాద్ మండలం నుండి అచ్చంపేట నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు భక్తులు మహిళలు పాల్గొనీ స్వామి వారి కల్యాణమును కల్లారా తిలకించారు. వేద పండితు ల మంత్రోత్సవ నడుమ స్వామివారికి ఎమ్మెల్యే దంపతు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే తో పాటు ఆలయ కమిటీ చైర్మన్ ఇమ్మడి నరహరి దంపతులతో పాటు మరికొందమంది కళ్యాణ మహోత్సవంలో పాల్గొ న్నారు. వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురి కాకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. తధానంత రం రాష్ట్రస్థాయి (ఓపెన్ టు హాల్) వాలీబాల్ టోర్న మెంట్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. డివిజన్ స్థాయి కోలాటలు, భజన పోటీలు ప్రారంభించ డం జరిగింది. గురువారం రాత్రి తొమ్మిది గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గతంలో ఎన్నడు లేని విధంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచారు. ఎత్తైన కొండపై వెలసిన లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయానికి వెళ్లడానికి భక్తులు గతంలో అనేక ఇబ్బందులు పడేవా రు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ సహాయ సహకారాలతో రోడ్డు మార్గం నుండి కొండపై వరకు సిసి రోడ్డు ఏర్పా టు చేయడం పట్ల భక్తుల రద్దీ మరింత పెరిగింది. వృద్ధులు, పెద్దలు ద్విచక్ర వాహనాలు ఫోర్ వీలర్స్ ద్వారా డైరెక్ట్ గా ఆలయం దగ్గరికి చేరుకొని స్వామివారి చెంతలం ప్రత్యేక పూజలం చేస్తున్నారు. ఆలయం ఆంజనేయ స్వామి గుడి నుండి భక్తి శ్రద్ధలతో భక్తులు 136 మెట్లు వెక్కుతూ... ఎత్తైన కొండ పైన ఉన్న లక్ష్మీ చెన్నకేశవ స్వామిని దర్శించుకుంటున్నారు. 400 సంవత్సరాల చరిత్ర గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయానికి రావడానికి అచ్చంపేట నియోజకవర్గం నుండి ప్రజలు భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. విద్యుత్ కాంతులతో ఆలయ ప్రాంగణం తీర్చిదిద్దడం జరిగింది. మూడు రోజులపాటు కొనసాగి ఉత్సవాలకు భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి డాక్టర్ అనురాధ, ఆలయ కమిటీ చైర్మన్ ఇమ్మడి నరహరి, ఎంపీపీ శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మోపతయ్య, కొయ్యల శ్రీనివాసులు, బీఆర్ఎస్ పార్టీ అచ్చంపేట నాయకులు శ్రీకాంత్ భీమా దంపతులు, అచ్చంపేట మాజీ ఎంపీపీ రామనాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగం, తిరుమలయ్యలతో పాటు కార్యకర్తలు, యువకులు, అన్ని గ్రామాల నుండి వచ్చిన మహిళలు, పెద్దలు వేలాదిగా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# డీకే శివకుమార్‌ను కలిసిన మల్లారెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

చేశారని, తిరిగి ప్రజలకు ఇవ్వాలని అనేక విధాలుగా పరోక్షంగా దాడి చేస్తున్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీలోకి మల్లారెడ్డిని నిరాకరించడంతో, మల్లారెడ్డి నేరుగా డీకే శివకుమార్ ను కలిసి పైరవీలు చేస్తున్ననట్లు నియోజకవర్గం వ్యా ప్తంగా చర్చనీయాంశంగా మారింది. గత కొన్ని రోజుల క్రితం మల్లారెడ్డి వారి అల్లుడు, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ల అక్రమ విద్యా సంస్థ లను, కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొట్టిన విషయం అందరికీ తెలిసిందే. మల్లారెడ్డి అక్రమ ఆస్తులను కాపాడుకోవడం కోసమే అధికార పార్టీలోకి వస్తున్నట్లు నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఓ మీడియా ప్రతినిధి, డీకే శివకుమార్ ఎందుకు కలిశారు అని అడగగా, వ్యాపార లావాదేవీల గురించి శివకుమార్‌ను కలశానని మల్లారెడ్డి తెలిపారు. తను పార్టీ మారబోనని, గతం లో కూడా స్థానిక రిపోర్టర్లకు తెల్చి చెప్పారు. ఏది ఏమైనా మల్లారెడ్డి గెలుస్తాడా ?. లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావుల డిమాండ్ నెరవేరుతుందా ? అని మల్కాజ్ గిరి పార్లమెంటు వ్యాప్తంగా బిఆర్ఎస్, కాంగ్రె స్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటారని, విశ్వాసనీయ సమాచారం.



# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



- వివిధ ప్రాంతాలలో సిఆర్పిఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:**

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకో వాలని, బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. గురువారం నాడు బాపూజీ నగర్, తాడ్ బందు, న్యూ బోయిన్ పల్లి, ఓల్డ్ బోయిన్ పల్లి వివిధ ప్రాంతాలలో కీలకమైన పోలింగ్ స్టేషన్ ల వద్ద, సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి ఆయన పర్యవేక్షించారు. స్థానిక ప్రజలను అడిగి అక్కడి వివరాలు తెలుసుకున్నా రు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఓటింగ్ శాతాన్ని పెంచుకోవాలని ప్రజలకు ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగేంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

**మిర్యాలగూడ (నేటి ఫోకస్‌న్యూస్)–మార్చి 14:**

హుజూర్ నగర్ నియోజకవర్గం పాలకీడు మండలం బెట్టే తండా లో నిర్వహించిన యన్.యస్.పి లిఫ్ట్ ఇరిగేషన్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మరియు ఇరిగేషన్ మరియు పౌరసరఫరాలశాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంత్రులతో మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో అర్హులకు అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేయాలని కోరారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిన్నారెడ్డి



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)** వనపర్తి నియోజక వర్గంలో గురువారం జరిగిన పలు వివాహ వేడుకలకు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఖిల్లా ఘనపురం మండలం ఆముదం బండ తండాలో దేవుడా నాయక్ కుమారుడు వివాహానికి హాజరయ్యారు. అలాగే పెద్దగూడెం తండాలో జరిగిన వివాహ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షులు గంజాయి రమేష్ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు నరేందర్ గౌడ్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ థీమ్ పార్క్ పనుల పరిశీలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాలా దేవేందర్ రెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్ ,మల్లాపూర్:** మల్లాపూర్ డివిజన్ పరిధిలో సుమారు నాలుగు కోట్ల రూపాయలతో అత్యాధునిక హంగులతో, ఆహ్లాదమైన థీమ్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నియోజక వర్గంలో అత్యంత సుందరంగా తయారవుతున్న థీమ్ పార్క్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొన్ని సూచనలు చేస్తూ, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు శేఖర్, లోకేష్, శ్రావణి, జిహెచ్ఎంసి అధికారులు డి ఈ రూపా, ఏ ఈ శ్రవంతి, వాటర్ బోర్డ్ అధికారులు డీజీఎం సతీష్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఖేలో తెలంగాణ- జీతో తెలంగాణ క్రీడలు ప్రారంభం



సికింద్రాబాద్ పార్లమెంట్ మహిళా క్రీడోత్సవాలు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** జింఖానా మైదానంలో అటల్ బిహారీ వాజ్పై ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన మహిళ క్రీడల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కేంద్రమంత్రి బిజెపి జి. కిషన్ రెడ్డి హాజరై, క్రీడా పోటీలను శ్రీ గణేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... క్రీడలతో మానసిక శారీరక ఉల్లాసానికి, దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఖేలో ఇండియా జీతో ఇండియా కార్యక్రమంలో భాగంగా ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించి కాసేపు క్రీడాకారుల ఆటలను తిలకించారు. ఈ సందర్భంగా ఏబీవీ ఫౌండేషన్ అధ్యక్షురాలు కావ్య కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో మహిళలను క్రీడల్లో ప్రోత్సహిస్తున్నట్టు ఆమె తెలిపారు.



**క్రీడలను ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వం: రాజ్యసభ సభ్యులు కే. లక్ష్మణ్.**

జింఖానా మైదానంలో జరుగుతున్న క్రీడలను రాజ్యసభ సభ్యుడు కే లక్ష్మణ్, శ్రీ గణేష్ తో కలిసి తిలకించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని, క్రీడల పట్ల నరేంద్ర మోడీ ప్రోత్సాహం ఉంటుందని, క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన తెలిపారు. శ్రీ గణేష్ మాట్లాడుతూ... సికింద్రాబాద్ పార్లమెంట్ లోని మహిళల క్రీడలు నిర్వహించడం జరుగుతుందని క్రీడలు మానసిక ఉల్లాసని కలిగిస్తాయని ప్రతి ఒక్కరు కూడా క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొంత దీపిక తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాల్యం నుంచే నైతిక విలువలను పెంపొందించుకోవాలి

**జిల్లా విద్యాధికారి గోవిందరాజులు**



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) :** విద్యార్థులు బాల్యం నుంచే నైతిక విలువలను పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి డా.యం.గోవిందరాజులు అన్నారు.గురువారం మనిగిళ్ళ జడ్పీ హైస్కూల్ లో జరిగిన "విలువల విద్యా మేళా" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ,పట్టుదలతో పాటు విలువలతో కూడిన జీవితాన్ని విద్యార్థులు చిన్నప్పటి నుండే అలవర్చుకోవాలని సూచించారు.త్యాగధనులైన మన జాతీయ నాయకులు నీతి నిజాయితీని ఆయుధంగా చేసుకుని మనకు స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టారని గుర్తు చేశారు.విలువలతో కూడిన విద్య విద్యార్థులకు బంగారు బాటలు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఆత్మీయ అతిథులుగా హాజరైన జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకటరమణ,బిసి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ విలువలు కొరవడుతున్న ఆధునిక జీవితంలో పిల్లలతో పాటు తల్లిదండ్రులకు కూడా అవగాహన కలిగించే విధంగా ఈ విలువల విద్య మేళా నిర్వహించడం అభినందనీయం అన్నారు.ప్రాచీన వ్యవస్థకు ఆధునిక వ్యవస్థకు గల తేడాను తెలుపుతూ మనిషి కోల్పోతున్న విలువలను గుర్తు చేసే విధంగా విద్యార్థులు తమ విషయ సేకరణను చేశారని కొనియాడారు.ఇందులో ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్.చంద్ర శేఖర్,గణేష్ కుమార్,మద్దిలేటి,ఆర్ డి ఎస్.నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్,కవులు జనజ్వాల, బైరోజు చంద్ర శేఖర్,గంధం నాగరాజు,ఉపాధ్యాయ సంఘం నాయకులు మహిపాల్ రెడ్డి,సూర చంద్ర శేఖర్,వరప్రసాద్ గౌడ్,శోభారాణీ,సుఖేందర్ రెడ్డి,పోచా రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దాంతోజు తెలంగాణ శ్రీనివాస చారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత





**నేటి ఫోకస్ న్యూస్, రంగారెడ్డి:** కందుకూరు మండలంలోని రాచులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు దాంతోజు తెలంగాణ శ్రీనివాస చారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులతో విజయం సాధించాలని కోరుతూ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన మంచి మనసుతోని దృఢ సంకల్పంతో పరీక్షలు రాయాలని చదువుకున్న పాఠశాలకు మరియు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో మీరు ఉన్నతమైన చదువు చదివి గొప్ప గొప్ప ఉద్యోగాలు సాధించి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వందనం రాజు ,దాంతోజు నరసింహ చారి ,ఇట్టవేణి కుమార్, తోట అభిలాష్, పాఠశాల యజమాన్యం మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి

**ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)** ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. గురువారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పెండింగ్ లో ఉన్న రోడ్ల విస్తరణకు స్థానిక శాసనసభ్యులు మెగా రెడ్డితో చర్చించి పనులు పూర్తి చేస్తామని చెప్పారు. రైల్వే లైన్ ఫారెస్ట్ యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేయిస్తానని ప్రధాన కూడళ్లలో ప్రముఖుల విగ్రహాల ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు వ్యవసాయ సాగునీటి విద్యుత్ శాఖలపై ప్రక్షాళన చేసి తగిన నిధులు కేటాయిస్తానని అన్నారు. వనపర్తి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు మరిన్ని కొత్త బస్సులు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య సేవాదళ్ నాయకులు జానకి రాములు కమర్ మియా రాగి వేణు పెంటన్న యాదవ్ సమద్ పరశురాం భాస్కర్ ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్ ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్ దిలీప్ చరణ్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** ఇంటి నుండి బయటకు వెళ్లిన ఒక వ్యక్తి అదృశ్యమైన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది పోలీసుల కథనం ప్రకారం ఉప్పల్ హడా నివసిస్తున్న కడారి తండ్రి రామయ్య వయసు 70 సంవత్సరాలు పక్షవాతం కూడా ఉంది తేదీ 9-3-2024 రాత్రి మూడు గంటలకు ఇంటి నుండి బయటకు పోయి తిరిగి రాలేదు అతని ఆచూకీ కోసం బంధువులు వద్ద స్నేహితుల వద్ద వెతికిన ఎలాంటి ఆచూకీ తెలియ రాలేదు దీంతో కుమారుడు క్రాంతి కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ శంకర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు ఎలాంటి ఆచూకీ తెలిసిన ఉప్పల్ పిఎస్ లో తెలుపగలరు

# అన్యువల్ డే సెలబ్రేషన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే






**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 14 :** మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు నందు గల గౌట్ హై స్కూల్ లో నిర్వహించిన అన్యూవల్ డే సెలెబ్రేషన్స్ లో ముఖ్య అతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హౌసింగ్ బోర్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ కి నాకు చాలా గొప్ప అనుబంధం ఉంది. మా సేవా కార్యక్రమాలు ఈ గ్రౌండ్ నుంచే ప్రారంభం అయ్యాయి అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి వారి విజయాలు ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆదర్శం కావాలి అని అన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు అల్ ది బెస్ట్ తెలియజేస్తూ. వారికి బి.యల్.అర్ బ్రదర్స్ ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.అర్ బ్రదర్స్ పాఠశాల సిబ్బందులు పాల్గొన్నారు.

# మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేయటంపై హర్షం వ్యక్తం

**ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మేకల రమేష్**



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ఎర్రుపాలెం మార్చి 14:** తెలంగాణ ప్రభుత్వం అన్ని కార్పొరేషన్ల తో పాటు మాదిగ కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మేకల రమేష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పొన్నం ప్రభాకర్ గారికి బట్టి విక్రమార్క కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్పొరేషన్ ద్వారా మాదిగలకు మేలు జరుగుతుందని, మాదిగలకు గుర్తింపు ఆయన వస్తుందని ఆశ బాగా వ్యక్తం చేశారు.

# ఘనంగా సెయింట్ పీటర్స్ హైస్కూల్ రజతోత్సవ వేడుకలు





రజతోత్సవ వేడుకల లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న సెయింట్ పీటర్స్ హైస్కూల్ విద్యార్థులు

**బోయిన్ పలి (నేటి ఫోకస్ న్యూస్) :** విద్య తోపాటు క్రీడలలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ఎన్నో విజయాలను సాధించి ఎందరికో విద్యను ఆంధిచిన బోయినపల్లి సీతారాంపురంలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్ 25 వసతులు పూర్తి చేసుకున్న సందర్బంగా కొత్త అధ్యాయానికి తెరతీస్తు, రజతోత్సవ వేడుకలను రెండు రోజుల పాటు అంగారాంగ వైభవంగా నిర్వహించారు. గురువారం జరిగిన పారంభోత్సవ కార్యక్రమాన్ని కన్నులపండుగగా నిరవహించారు. ఈ కార్యాక్రమనికి హెూలీ స్పిరిట్ ఎడ్యుకేషన్ సంస్థ గాడ్ ఫాదర్ వాస్తుశిల్పి నర్రా జోసెఫ్ నారాయణ రెడ్డి, జ్ఞాన సంరక్షకుడు, విద్యా పయోనిర్ గోపు జోజి రెడ్డి, విద్యా నూతనీకరణకర్త, నవకేతన నాయకుడు, హైదరాబాద్ లోని ఎస్పిహెచ్ఎస్ అధ్యక్షుడు తుమ్మ బాల రెడ్డి, లు ముఖ్య అతిధులుగా పాల్గొని రజతోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రజతోత్సవ వేడుకలలో లోగో ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భాంగా ఐక్యత, సామరస్యత పాఠశాల విలువలు, సూత్రాల పట్ల ప్రతిబద్ధతను సూచిస్తూ, పాఠశాల వ్యవస్థాపక ప్రధానోపాధ్యాయుడు టి.వి.రెడ్డి, సెక్రటరీ కరస్పాండెంట్ అల్ఫోన్స్ రెడ్డి లు పాఠశాల జెండా ఎగురవేశారు. పాటశాలలో చదువుకుని ఉన్నత శిఖరాలను అందుకున్న పలువురు పూర్వ విద్యార్థులను సత్కరించారు, ఈ సంధర్భంగా హృదయాన్ని కదిలించే ఏక్ జిందగీ" పాటలతో పటు విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశారు. తుమ్మ బాలరెడ్డి మాట్లాడుతూ సెయింట్ పీటర్స్ హైస్కూల్, బోయిన్ పల్లి, రజతోత్సవ వేడుకలు యువ మనస్సులను పరిపోషించడం, విద్యలో శ్రేష్టతను పెంపొందించడంలో ఉన్నతమైన ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచించడంతో పాటు కొత్త ఆధ్యాయానికి తెర తీస్తున్నాం అని అన్నారు. రాబోయే రోజులలో పాటశాలలో విద్యను సేవ భావంతో నిర్వహిస్తామని, విద్యతోపాటు క్రీడలకు కూడా అధిక ప్రధాన్యతను ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటశాల డైరెక్టర్ అరుణ రెడ్డి, పాటశాల ప్రిన్సిపాల్ సువర్ణ, పిఈటిలు, ఉపాధ్యాయులు, సిబంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా ఆధ్వర్యంలో**



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 14:** బోనకల్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా ఆధ్వర్యంలో గురువారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాలతి దాస్ మాట్లాడుతూ విద్యార్థి జీవితం లో పదవ తరగతి ఒక మైలు రాయి వంటిదన్నారు. ఆ మైలురాయి దాటితే నాలుగు రోడ్ల కూడలిలా రకరకాల అవకాశాలు కనిపిస్తాయని వాటిలోని అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్బాబు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు సంస్థ తరుపున పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సంస్థ చేపడుతున్న కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు చదువుకుని సిద్ధంగా ఉండాలన్నారు. పరీక్ష సామాగ్రిని అందించిన సన్ రైజ్ సంస్థకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై హర్షనీయం

**ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు**



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 14:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీల లో భాగంగా ఆర్యవైశ్యులను కార్పొరేషన్ గా ప్రకటించటంపై హర్షణీయమని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చెడే వెంకటేశ్వర రావు అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి మండల ఆర్యవైశ్య సంఘం తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల వారికి లబ్ధి చేకూరుతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైన అనతి కాలంలోనే ఆర్యవైశ్యులను గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఆర్యవైశ్యులను పట్టించుకున్న పాపాన లేదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన మూడు నెలల్లోనే ఆర్యవైశ్యులను గుర్తించడంపై ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు, గుర్రం పూర్ణచంద్రరావు, పి గోపి, తెల్లాకుల శ్రీనివాసరావు, విశాలాక్షి బాబు, వి సీతారాములు, కే శ్రీను, సిహెచ్ సాయి బాబా, రంగా జనార్ధన్, ఎం రవి, చెన్నా సుధీర్, చిన్న భాను, బచ్చు వెంకటేశ్వర్లు, ఏ చింటూ, అనుమోలు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





## మాల,మాదిగ ఉప కులాల కార్పొరేషన్ ప్రకటనపై హర్షం...

**బొబ్బిళ్ళపాటి బాబురావు కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు**



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర మార్చి 14:** మాల,మాదిగ ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడానికి స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గల్కి ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం నియోజకవర్గం లోని వందమంది బీఆర్ఎస్ కార్యకర్తలకు, వారి అనుచరులకి దళిత బంధు ప్రకటించి యావత్తు దళిత సమాజాన్ని మోసం చేశారు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కూడా ఇతర పథకాలకు దారి మళ్లించి దళితులకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన అంబేద్కర్ అభయాసం ద్వారా దళితులకు ఇస్తామన్న 12 లక్షల హామీ దళితుల జీవితాల్లో పెను మార్పులు వస్తాయన్నారు.